రాగం: సురటి

తాళం: ఆది

మరలి మరలి జయ మంగళము
సొరిది నిచ్చలును శుభమంగళము

1. కమలారమణికి గమలాక్షునకును
మమతల జయ జయమంగళము
అమరజననికిని అమరవంద్యునకు
సుముహూర్తముతో శుభమంగళము

2. జలధికన్యకును జలధిశాయికిని
మలయుచును శుభమంగళము
కలిమికాంతకాకలికివిభునికిని
సుళువుల యారతి శుభమంగళము

3. చిత్తజుతల్లికి వేంకటపతికిని
మత్తిల్లిన జయమంగళము
యిత్తలనత్తల యిరువురకౌగిటి
జొత్తులరతులకు శుభమంగళము